03062025-MAI-06_Layout 1 6/3/2025 1:33 AM Page 1

'వేదిక' పేజీ కోసం సమకాలీన అంశాలపై వ్యాసాలను ఈ చిరునామాకు పంపించండి. మీ వ్యాసం 700 పదాలకు మించకుండా ఉండాలి. చిరునామా: 8-2-603, 1/7,8,9 కృష్ణాపురం, రోడ్ నం.10, బంజారాహిల్స్, హైదరాబాద్-500034. e-mail: editpage@ntnews.com

నమస్తే తెలంగాణ

డాలస్‌లో గులాబీ సంరంభం

జూన్ 2 అంటే బిగించిన పిడికిలి తెలంగాణ భౌగోళిక పటంగా పరిణమించిన రోజు. ఆత్మగౌరవ పోరాటం అద్వితీయ విజయం సాధించిన రోజు. రాజకీయంగా తెలంగాణ పతాకం రెపరెపలాడిన రోజు. ఈ సారి ఈ పండుగ రెండు విధాలా ప్రాముఖ్యాన్ని సంతరించుకున్నది. రాష్ట్ర అవతరణం రోజున, రాష్ట్రాన్ని సాధించిన బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభ కలిపి జరుపుకోవడం విశేషమైతే, ఈ అపురూప కలయికకు అమెరికాలోని డాలస్ వేదిక కావడం మరో విశేషం. తెలంగాణ పోరాటం ఈ గడ్డ మీద జరిగినా దేశ దేశాల్లోని తెలంగాణ బిడ్డలు చేపట్టిన సంఘీభావ కార్యక్రమాల అండదండలు అసామాన్యమైనవి. ఉద్యమానికి వారు కలిగించిన ఉత్తేజం అద్వితీయమైంది. తెలంగాణ ఎన్నారైల పోరాటదీప్తిని గౌరవించుకుంటూ డాలస్‌లో నిర్వహించిన భారీ సభ తెలంగాణకు ఓ మూలమలుపు. అదొక మహా సంరంభం. మహత్తర సందర్భం. విశ్వవేదికపై జరిగిన తెలంగాణ అలయ్ బలయ్.

డాలస్ సభ బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్‌కు ఆత్మీయ నీరాజనాలెత్తింది. అమెరికాలోని పలు నగరాలతోపాటుగా ఇతర దేశాల నుంచి పెద్దసంఖ్యలో వచ్చిన ఎన్నారైలు హాజరైన ఆ సభలో ఆయనకు లభించిన స్వాగత సత్కారాలు అపురూపమైతే, అద్భుతమైన రీతిలో ఆయన చేసిన ప్రసంగం ఓ మైలురాయిగా నిలుస్తుంది. తెలంగాణ మట్టి పరిమళాన్ని గుర్తు చేస్తూ 'జననీ జన్మభూమిశ్చ' అంటూ తన ప్రసంగాన్ని ప్రారంభించారు కేటీఆర్. మారిన పరిస్థితుల్లో మరో పోరాటానికి సన్నద్ధం కావాలని దిశానిర్దేశం చేశారు. బీఆర్ఎస్ అభిమానుల్లో నూతనోత్సాహం కలిగించారు. 'తెలంగాణ గాలివాటంగా వచ్చిన రాష్ట్రం కాదు. సుదీర్ఘ యాతనలు, అమరుల త్యాగాలతో రాష్ట్రాన్ని సాధించుకున్నం. సాధించుకున్న రాష్ట్రాన్ని అన్నిరంగాల్లో అగ్రస్థాయిలో నిలుపుకొన్నం. తెలంగాణ విఫల రాష్ట్రం అవుతుందని, పాలించడానికి నేతలున్నారా అని గేలి చేసినవారే తమకు కూడా తెలంగాణలోని నేతల వంటి పాలకులుంటే బాగుండనే రీతిలో ప్రశంసలందుకున్నాం' అని గుర్తుచేశారు.

కానీ, నేడు పరిస్థితి తారుమారైంది. మాయదారి హామీల మోసకారి పాలనలో రాష్ట్రం చీకట్లలోకి జారుకున్నది. ప్రజలు ఆగమాగమైపోతున్నరు. అవస్థలు పడుతున్నరు. కేసీఆర్ పాలన నాటి మంచిరోజులను పదే పదే గుర్తుచేసుకుంటున్నరు. ఈ నేపథ్యంలో కేటీఆర్ తన చల్లని మాటలతో గుండెదిటవు కల్పించారు. తెలంగాణలో మళ్లీ వెలుగులు విరజిమ్మే రోజు ఎంతో దూరంలో లేదని కేటీఆర్ ఢంకా బజాయించారు. మరో మూడేండ్లలో మళ్లీ కేసీఆర్ నేతృత్వంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడి తీరుతుందని భరోసా కల్పించారు. బిడ్డ మళ్లీ తల్లి ఒడికి చేరుతుందని భావగర్భితంగా చాటిచెప్పారు. కేటీఆర్ తన ప్రసంగాన్ని రాజకీయాలకే పరిమితం చేయకుండా ఎన్నారైలతో బీఆర్ఎస్ అనుబంధాన్ని ప్రత్యేకంగా స్మరించుకున్నారు. సాంకేతిక రంగంలో వస్తున్న మార్పులను, విశేషించి ఏఐని అందిపుచ్చుకోవాలని పిలుపునివ్వడం గమనార్హం. అంతేకాకుండా అటు అమెరికాతో పాటుగా దేశ దేశాల వలస విధానాల్లో వస్తున్న పెను మార్పుల వల్ల తెలంగాణ బిడ్డలకు ఎదురవుతున్న సమస్యలనూ ప్రస్తావించారు. ఎవరికి ఏ కష్టం వచ్చినా బీఆర్ఎస్ ఎల్లవేళలా, అన్నివిధాలా ఆదుకుంటుందని భరోసా ఇచ్చారు. తెలంగాణకు సేవచేయడం బరువు కాదని, అది తమ బాధ్యతని కేటీఆర్ చెప్పడం కొసమెరుపు.

తెలంగాణ శాశ్వత శత్రువు

టీడీపీ అధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ్ సీఎం నారా చంద్రబాబును తెలంగాణకు శాశ్వత శత్రువుగా ప్రకటించవలసిన సమయం వచ్చింది. తెలంగాణకు సంబంధించి గత పాతికేండ్లలో ఇంతింత జరిగినప్పటికీ ఈ పరిణామాల పరంపర నుంచి ఆయన ఎటువంటి పాఠాలు నేర్వలేదు. గతంలో ఎన్నెన్ని కుయుక్తులు పన్నినా కనీసం ఏపీ విడిపోయి, పదేండ్లు గడిచి, తను అక్కడ రెండవసారి అధికారానికి వచ్చిన తర్వాతనైనా తమ రాష్ట్రానికి పరిమితమై ఉంటే, కాలం గడిచిన కొద్దీ గత గాయాలను తెలంగాణ క్రమంగా మరిచిపోయి ఉండేదేమో. కానీ ఆయన తన నిజ స్వరూపాన్ని, నిజ స్వభావాన్ని, నిలువెల్లా మూర్తీభవించిన స్వార్థ ప్రయోజనాలను మాత్రం వదులుకోలేక, తెలంగాణకు వీలైనంత హాని చేయటాన్ని తన కర్తవ్యాలలో ఒకటైనట్టు వ్యవహరిస్తున్నారు.

టంకశాల అశోక్

> తెలంగాణ రాష్ట్రాన్ని సీమాంధ్ర పాలకులంతా వ్యతిరేకించిన వారే. కానీ, వారిలో అందరి కన్న ఎక్కువ ద్వేషం చంద్రబాబు పట్ల కలగటానికి కొన్ని కారణాలున్నాయి. మొదటి నుంచీ ఆయనకు ఒక పెద్ద మానిప్యులేటర్ అనే పేరున్నది. ఎన్టీఆర్ ఉదంతం నుంచి కుట్రదారు, వెన్నుపోటుదారనే గుర్తింపు వచ్చింది.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తనంతట తానుగా ఎంతో ఘనంగా అభివృద్ధి చెందేందుకు కావలసిన వనరులతో పాటు ఇతర హంగులు ఎన్నెన్నో ఉన్న స్థితిలో చంద్రబాబు తన ప్రతిభా సామర్థ్యాలను, అనుభవాన్ని, కేంద్ర ప్రభుత్వంతో ఏర్పడిన ఘనిష్ఠ సంబంధాలను ఉపయోగించి ఎంత అభివృద్ధినైనా సాధించుకోవచ్చు. అది చూసి తెలంగాణ కూడా ఒక సోదర తెలుగు రాష్ట్రంగా సంతోషిస్తుంది. కానీ ఆయన అంతటితో ఆగక తెలంగాణపై తను ఇన్ని దశాబ్దాలుగా సాగించిన కుయుక్తులను ఇప్పటికీ కొనసాగిస్తున్నారు. ఆ పని రహస్యంగా చేస్తూ ఎవరికీ తెలియటం లేదని భ్రమపడితే అది వేరు. కాని, అన్ని రహస్యాలు ఎప్పటికప్పుడు తెలంగాణ ప్రజలకు మొదటి నుంచి బట్టబయలవుతూ, ఆయన వారి దృష్టిలో నిలువెల్ల విషప్రాయుడైన వ్యక్తిగా స్థిరపడిపోయి, ఏహ్యభావానికి గురికావటం 2014 కన్న ముందునుంచే ఉన్నది. ఈ మాట తను కూడా గ్రహించినట్టు అపుడపుడు తను చేసే వ్యాఖ్యలు, అర్థోక్తులను బట్టి అర్థమవుతుంటుంది. అటువంటపుడు కనీసం ఆత్మగౌరవం గల మనిషి, తన పద్ధతిని కొంతైనా మార్చుకోవాలి. కానీ, పులిచారలు ఎప్పటికీ మారవన్నట్టు ఆయన మళ్లీ మళ్లీ అవే లక్షణాలను ప్రదర్శిస్తున్నారు. తెలంగాణ విలీనమై ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన 1956 నుంచి ఈ 59 ఏండ్లలో ఆంధ్ర ధనికవర్గాలకు చెందిన అనేక మంది నాయకులను, వారి వ్యవహరణాశైలిని గమనించాము గాని, ఇంతటి ఘనుడు మరెవరూ లేరు. ముమ్మందు ఉండకపోవచ్చు కూడా. చంద్రబాబును తెలంగాణకు శాశ్వత శత్రువుగా పరిగణించవలసి ఉంటుందనేంత తీవ్రమైన మాటను ఉపయోగించవలసి రావటం ఉబుసుపోకనో, సంచలనానికో కాదు.

తెలంగాణ గురించి తన భావజాలాన్ని, ప్రకటనలను, వాస్తవ చర్యలు అన్నింటిని ఎవరైనా క్రోడీకరించి ఒక జాబితాగా రాస్తున్నారో, లేదో తెలియదు. రాస్తుండకపోతే రాయటం అవసరం. చంద్రబాబు చరిత్రలో అవి ఒక అధ్యాయమవుతాయి. 'తెలంగాణ – చంద్రబాబు' అనే శీర్షికతో. తెలంగాణతో నిమిత్తం లేకుండా కూడా ఆయన చరిత్ర పెద్దదే. ఆ విశేషాలు, ఘనతలు తరచూ చర్చల్లోకి వస్తుండేవే. వాటితో తెలంగాణకు యథాతథంగా ప్రత్యక్ష సంబంధమైతే ఏమీ లేదు. కానీ, ఒక వ్యక్తి స్వభావం అన్నది మౌలిక లక్షణం అయినప్పుడు, అది భిన్న విషయాలలో ప్రతిఫలిస్తుంది. అది తెలంగాణకు సంబంధించి కూడా గతంలో జరిగింది, ఇప్పటికీ జరుగుతున్నది. ఆ విధంగా ఆ మేరకు ఆయన తక్కిన చరిత్ర కూడా తెలంగాణకు ప్రాసంగికమవుతుంది.

> చంద్రబాబు తెలంగాణ గురించి మొన్నటి పార్టీ మహానాడు సభలలో మరొక మారు అన్న మాటలనే గమనించండి. ఒకటి, తాను కాళేశ్వరాన్ని ఎప్పుడూ వ్యతిరేకించలేదు. రెండు, గోదావరిపై ప్రాజెక్టులను కాదనలేదు. మూడు, తెలంగాణ ప్రజల తలసరి ఆదాయం మొత్తం దేశంలోనే అత్యధిక స్థాయికి పెరగటానికి పునాదులు వేసింది తానే. నాలుగు, తనకు ఆంధ్ర, తెలంగాణలు రెండు కండ్ల వంటివి.

నిజానికి ఈ మాటలు ఆయన లోగడ కూడా పలుమార్లు అన్నారు. రెండు కండ్ల మాటనైతే ఉద్యమ సమయంలో చప్పున్నారు మార్లు ప్రకటించారు. హైదరాబాద్ నిర్మాణం, అభివృద్ధి, తెలంగాణ దేశానికే ధాన్యాగారంగా ఎదగటం వంటి వన్నీ కూడా తన ఘనతలేనని కడపలో మరొక మారు అందరికీ గుర్తుచేయటం ఎందువల్లనో గాని మరిచిపోయారు. లేక వార్తలలో రాలేదేమో మనకు తెలియదు. ఇక బనచకర్ల విషయమైతే వల్లింపులు సరేసరి.

ఈ విధమైన మాటలలోని వాస్తవాలేమిటో తెలంగాణ ప్రజలకు మొదటి నుంచి అర్థమైనవే. తెలంగాణ రాష్ట్రాన్ని సీమాంధ్ర పాలకులంతా వ్యతిరేకించినవారే. కానీ, వారిలో అందరికన్న ఎక్కువ ద్వేషం చంద్రబాబు పట్ల కలగటానికి కొన్ని కారణాలున్నాయి. మొదటినుంచీ ఆయనకు ఒక పెద్ద మానిప్యులేటర్ అనే పేరున్నది. ఎన్టీఆర్ ఉదంతం నుంచి కుట్రదారు, వెన్నుపోటుదారనే గుర్తింపు వచ్చింది. ఆర్థిక సంస్కరణలను అప్పటి ప్రధాని మన్మోహన్‌సింగ్ సహా దేశంలో ఎవరూ చేయనంత స్థాయిలో తలకెత్తుకొని రైతాంగానికి, ఇతర వర్గాలకు కలిగే హానిని లెక్కచేయకుండా ఇటు సంపన్నవర్గాలకు, అటు ప్రపంచ బ్యాంకుకు ఊడిగం చేయటం ద్వారా ప్రజాస్వామ్యానికి వ్యతిరేకి అనే ప్రతిష్ఠ లభించింది. నక్సలైట్ ఉద్యమకారులను పనిగట్టుకొని బూటకపు ఎన్‌కౌంటర్లలో బలి తీసుకొని హంతకుడనే పేరు సంపాదించారు. తెలంగాణ వనరులను, హైదరాబాద్ నగర భూములను తమ సీమాంధ్ర దోపిడీ తరగతులకు అప్పగించి తెలంగాణ దోపిడీదారు అనే కీర్తి పొందారు. ఎన్టీఆర్ ప్రవేశపెట్టిన పేదల సంక్షేమ పథకాలను, సబ్సిడీలను, బోర్లపై ఆధారపడి సాగే తెలంగాణ రైతులకు కరెంటు సబ్సిడీలను కోతలు పెట్టి రద్దుచేసి సామాన్యుల వ్యతిరేకి అనే పేరు పొందారు. చివరికి వచ్చేసరికి తెలంగాణ ఉద్యమ సమయంలో ఎంతెంత టక్కరితనాలు చూపారో లెక్కలేదు.

అటువంటి బహుముఖ ప్రతిభా నేపథ్యం గల చంద్రబాబు, ఇక తెలంగాణ రానుండగా, సీమాంధ్ర కాంగ్రెస్ వారితో కుమ్మక్కయి అసెంబ్లీకి రాజీనామాలు చేసి, ఆ తీవ్రమైన నిరాశా నిస్పృహలలో వందలాది మంది తెలంగాణ యువకుల ఆత్మ బలిదానాలకు తానూ ఒక కారణమయ్యారు. కాంగ్రెస్ హంతకులకు సహ హంతకుడయ్యారు. తెలంగాణ అన్న పదాన్నే అసెంబ్లీలో బాహాటంగా నిషేధించిన ఆయన, ఇటువంటి ద్రోహాలు అనేకం సాగిస్తూనే, తనకు రెండు ప్రాంతాలు రెండు కండ్లనే కపటపు డైలాగులు కూడా వినిపిస్తూ పోయారు. ఉమ్మడి రాష్ట్ర చరిత్ర యావత్తూ తెలంగాణ పట్ల జలదోపిడీ చరిత్రకాగా, రాష్ట్ర విభజన తర్వాత సైతం చంద్రబాబు పీడ వదలలేదు. నదీజలాల పంపిణీకి అడుగడుగునా చిక్కుముళ్లు, అనేకానేక ప్రాజెక్టుల నిర్మాణ పథకాలపై వరుసగా కేంద్ర సంస్థలకు ఫిర్యాదులు, అనుమతులు లేకున్నా అక్రమ నిర్మాణాలు, నీటి తరలింపులు ఆయనకు నిత్యకృత్యమైపోయాయి. ఇప్పుడు బనకచర్ల వంతు వచ్చింది.

తెలంగాణ పట్ల ఈ విధమైన దశాబ్దాల విద్రోహం ఈ రాష్ట్ర ప్రజలకు ఇంకా మానని గాయంగా ఉండగా, కడప మహానాడులో చంద్రబాబు పైన పేర్కొన్న వల్లింపులను మరొకసారి చేశారు. ఆరని తెలంగాణ వ్యతిరేకతల అగ్గిపై మరింత ఆజ్యం పోశారు. తన పట్ల ఇక్కడి ప్రజలలో రాష్ట్ర విభజన తర్వాత ఏండ్లు గడిచిన తర్వాత సైతం ఇంకా ఎంత అసహ్యం మిగిలి ఉన్నదో 2018 అసెంబ్లీ ఎన్నికలను బట్టి అయినా కాస్త వివేకం గలవారికి అర్థమై ఉంటుంది. అందరికీ అయింది ఒక్క చంద్రబాబుకు తప్ప. అయినప్పటికీ తెలంగాణపై, ముఖ్యంగా హైదరాబాద్ మహా నగరంపై ఆశ చావని ఆ మనిషి, ఏదో ఒక పన్నుగడతో ఇక్కడ పాగా వేయాలని ఈ రోజుకు కూడా కలలు కంటున్నారు. తెలంగాణ వేరే రాష్ట్రంగా ఏర్పడే సూచనలు స్పష్టంగా కనిపించినప్పుడు, కనీసం హైదరాబాద్‌ను విడదీసేందుకు, అంబేద్కర్ ఎన్నడో అన్న కాలం చెల్లిన సెకండ్ క్యాపిటల్ ముసుగులో కేంద్ర పాలిత ప్రాంత ఆలోచనను కాంగ్రెస్‌లోని ఒక వర్గంతో, కొందరు సోకాల్డ్ తెలంగాణ బడుగు మేధావులను ప్రలోభపెట్టి వెంట చేర్చుకొని బలంగానే కేంద్రం వద్ద ప్రతిపాదించారు. అవేవీ నెరవేరకపోవటంతో హతాశులై, రాష్ట్రాలు వేరైనాక ఇతరత్రా సమస్యలు సృష్టించటం ప్రారంభించారు.

> ఇందులో సరికొత్త అధ్యాయం చంద్రబాబు ఏడాది కిందట తిరిగి అధికారానికి రావటంతో మొదలైంది. ఇప్పుడది రెండు విధాలుగా కనిపిస్తున్నది. ఒకటి, ఇదివరకటి వలెనే నదీజలాలు, ప్రాజెక్టుల నిర్మాణం, ఉమ్మడి ఆస్తుల పంపకం, ఇక్కడి కేంద్ర సంస్థలను తరలించ జూడటం వంటివి కాగా, అంతకుమించిన ప్రమాదకరమైన వ్యూహం ఒకటి సాగుతున్నది. అది, తన టీడీపీ, బీజేపీ, జనసేన, తమతో కలిసి రాగల వివిధ వర్గాలు, తాము ప్రలోభపెట్టగలవారు, తమ మీడియా కలిసి తెలంగాణలో ఎన్డీయేను ఉనికిలోకి తేజూడటం. ఇది వారు ఇంచుమించు బహిరంగంగా చెప్తున్న మాట.

పైన పేర్కొన్న మొదటి అంశం పూర్తిగా కేంద్రంలోని ప్రభుత్వ నాయకత్వపు సహకారంతో జరుగుతున్నట్టు కనిపిస్తున్నదే. రెండవది వారి ప్రత్యక్ష భాగస్వామ్యం కలది. తెలంగాణ పట్ల ప్రధాని మోదీ తన మొదటి ఎన్నిక ప్రచార సమయం నుంచే స్పష్టమైన వ్యతిరేకతను ప్రకటించటం తెలిసిందే. ఇక్కడ బీజేపీని అధికారానికి తేవాలనే కోరిక 2014 నుంచి మూడుసార్లు జరిగిన ఎన్నికల్లో నెరవేరకపోవటమే గాక, కనీసం సమీప భవిష్యత్తులోనైనా అటువంటి అవకాశాలు కనిపించకపోవటంతో, కొత్తగా పైన పేర్కొన్న తరహాలో ఎన్డీయే కూటమి ద్వారా ఆ పనిచేసే ప్రయత్నాలు తెరవెనుక బాగానే సాగుతున్నాయి. అనగా, ఆ రూపంలో సీమాంధ్ర ధనిక దోపిడీ వర్గాలు చంద్రబాబు మార్గనిర్దేశంలో తెలంగాణను తిరిగి తమ వలసగా మార్చజూడటమన్న మాట. ఈ ప్రమాదం చంద్రబాబును తెలంగాణకు శాశ్వత శత్రువుగా చేస్తున్నది. తస్మాత్ జాగ్రత్త. ■

తెలంగాణ స్ఫూర్తి

నాతెలగాణ రాష్ట్రము సనాతన
కాలమునుండి గూడ దు
ర్జాతుల వారు చేసెడు దురాగత
పాపములన్ దళించక ని
ర్భీతిగ ఉద్యమమ్ముల నపేక్షిత
పోరును సల్పె ఎప్పుడే
లీతులగాని మౌనమును రిత్తగ
దాల్చగ లేదు విజ్ఞతన్

వీరులకెప్పుడీ పుడమి పేరును
గాంచె ననాది నుండియున్
పోరును సల్పి స్వేచ్ఛను
అపూర్వముగా భువి కాంచ నెంచి
యె
వ్వారల శత్రు మూకల రవంత
మిగుల్చక పారదోలి యీ
భారత భూమిపై గనె వివర్ధిత
స్ఫూర్తి నిరంతరమ్ముగన్

తెలగాణన్ తమ స్వార్థపూరితపు
నిస్తేజంపు వ్యూహమ్ములన్
తలపెట్టన్ తమ దుష్టభావముల
స్వాంతమ్మందు యోచించుచున్
మెలగన్ జూచెడు
వారిన్‌ోర్చుకొనుచున్ మేలందుటల్
జేయ నా
ఖలులన్ మానసమందు
ఓర్చుకొనిరే కాఠిన్యమున్ జూపకన్

నైజాముున్ సహియింపకీ జనము
విన్నానమ్ము జూపించుచున్
తేజమ్మొప్పగ పోరు సల్పిరిట ఆ
ధీశక్తులన్జూపుచున్
నైజమ్ముున్ భువి జూపినారిచట
సంధానించు వ్యూహమ్ములా
రాజుల్ కాలికి బుద్ధి సెప్పి చనగన్
రారాజులున్ వీరులున్

కాకతి వంశధీమణులు క్రాంతిని
జూపుచు శత్రుమూకలన్
పీకమడంచ గల్గిరి సువీక్షతమౌ తగు
పోరుసల్పి ఎం
దాక తెలుంగు నేలది ముదమ్మున
నుండెనొ అంతదాక వి
ద్యాకిరణమ్ములుం దగ
నయమ్మును పంచుచు నుండి
రెప్పుడున్

డాక్టర్ రఘుపతి శాస్త్రుల

అవార్డులతో గద్దరన్న ఆత్మఘోష!

గద్దరన్న పేరుతో తెలంగాణ ప్రభుత్వం సినిమా అవార్డులను అందిస్తుందని, నంది అవార్డులను పునరుద్ధరిస్తుందని తెలిసినప్పుడు ఒక సినిమా వ్యక్తిగా నేను చాలా సంతోషించాను, తెలంగాణవాదిగా కొంత సందేహించాను. నిన్న, ఇవ్వాళ గద్దర్ అవార్డుల కమిటీ ప్రకటనలు చూశాక నేను భయపడిందే జరిగింది. ఇన్ని రోజులు సినిమా అవార్డులు లేవని బాధపడినవారు, ఇప్పుడు ప్రకటించిన ఈ అవార్డులతో తెలంగాణ అస్తిత్వాన్ని సొంత మనుషులే దెబ్బతీయడాన్ని చూసి విలవిల్లాడుతున్నారు.

లక్ష్మణ్ మురారిశెట్టి
90119 66666

గతంలో ఇచ్చిన నంది అవార్డులైనా, మరే అవార్డులైనా మొదటి సార్వజనీనత– సమాజానికి వాటివల్ల ఒనగూడే ప్రయోజనం, అది అందించిన సామాజిక చేతనమే కొలబద్ద. వీటి తర్వాతే మిగతా ఏ అంశాలైనా. అయితే ఈ అవార్డులు ఆ దిశగా తెలంగాణ సినిమాకు చేసే ప్రయోజనం ఏమిటో విజ్ఞులైన జ్యూరీ మెంబర్లు కాని, ప్రభుత్వ పెద్దలు కాని ఇదమిత్థంగా చెప్పగలరా? నాడు మద్రాస్ కేంద్రంగా తెలుగు రాష్ట్రం, అందులో భాగంగా సినీ పరిశ్రమ ఉండేదనేది జగమెరిగిన సత్యం. క్రమంగా టాలీవుడ్ మొత్తం హైదరాబాద్‌కు తరలివచ్చింది. కానీ, పెత్తనం మాత్రం ఆంధ్రా వారిదే. అందుకే తెలంగాణ ఉద్యమం ఉవ్వెత్తున సాగిన 2001 నుంచి 'మన తెలంగాణ సినిమా మనకు కావాలి' అని నినదిస్తూనే ఉన్నాం. అదృష్టం లేకో, అవకాశాలు రాకో తెలంగాణ సినిమా ఇంకా తండ్లాటల్లోనే ఉన్నది. అలాంటి సమయంలో అవార్డులు ఇవ్వట్లేదని గగ్గోలు పెట్టి నవాళ్లంతా కలిసి మూలిగే నక్కపై తాటిపండు పడ్డ చందంగా గద్దర్ అవార్డుల ప్రకటన చేశారు. దీన్ని చూస్తుంటే తెలంగాణ సినిమా అనే భావనను సమూలంగా తుడిసిపెట్టే దిశలో ఉన్నట్టుగా కనిపిస్తున్నది.

> తెలంగాణ నుంచి ఆస్కార్ పురస్కారం సాధించిన చంద్రబోస్, 'మా భూమి'తో నాడే తెలంగాణ సినిమా అంటే ఏమిటో ప్రపంచానికి చాటిచెప్పిన బి.నర్సింగరావు, కమర్షియల్ సినిమా అంటే ఏమిటో యానిమల్‌తో చూపించిన సందీప్‌రెడ్డి వంగా.. ఇలా చెప్పుకొంటూపోతే తెలంగాణలో ఎంతోమంది లబ్ధప్రతిష్ఠులున్నారు. ఎందు కు వీరిని జ్యూరీ సభ్యులుగా తీసుకోలేదనే ప్రశ్న వంటివెన్నో ఉదయిస్తున్నాయి.

2024లో ఉత్తమ నటుడిగా ఎంపికైన ఎర్రచందనం స్మగ్లర్ పుష్ప పాత్రతో సామాజిక ప్రయోజనమేంటి? ఉత్తమ చిత్రాలుగా 'షరతులు వర్తిస్తాయి' వంటివి ఎందుకు పరిగణనలోకి లేకుండాపోయాయి? జనాదరణ పొందడం, భారీ కలెక్షన్లు రాబట్టడమే ప్రామాణికం అనుకుంటే.. ఉత్తమ సినిమా అనే పేరుకు బదులు అత్యధిక ప్రజాదరణ పొందిన సినిమా లేదా అత్యధిక కలెక్షన్లు రాబట్టిన సినిమా అనే పేరుతో అవార్డులు అందించవచ్చు కదా.

గతంలో ఉన్నవనే సాకుతో ఎన్టీఆర్ నేషనల్ ఫిల్మ్ అవార్డు, రఘుపతి వెంకయ్య ఫిల్మ్ అవార్డు, నాగిరెడ్డి చక్రపాణి అవార్డు, బీఎన్ రెడ్డి.. తదితర ఆంధ్రా ఆధిపత్యానికి సంకేతమైన పేర్లను కొనసాగించడంలోని ఔచిత్యమేంటి? తెలంగాణ సినీ ప్రముఖుల పేరుతో అవార్డులు ఇవ్వడానికి పైడి జయరాజ్, కాంతారావు ఇద్దరి పేర్లు మాత్రమే కనిపించాయా? అసలు చిత్ర పరిశ్రమ హైదరాబాద్‌లో స్థిరపడటానికి సొంత జాగా ఇచ్చి, వేల మందికి గూడు కల్పించిన మహనీయుడు ప్రభాకర్‌రెడ్డి పేరుతో కనీ సం ఒక్క అవార్డు అయినా ఇవ్వాలనే ఆలోచన ఎందుకు రాలేదు? ఎన్టీఆర్ అవార్డును బాలకృష్ణకు ఇచ్చారు. దశాబ్దంగా సినిమాలకు దూరంగా ఉంటున్న కమర్షియల్ రైటర్ యండమూరి కంటే.. తెలంగాణ అమూలాగ్రాన్ని అద్భుతంగా వర్ణించిన 'పూసిన పున్నమి వెన్నెల మీన' వంటి బ్రీత్ లెస్ సాంగ్ అందించిన గోరెటి వెంకన్న.. రఘుపతి వెంకయ్య అవార్డుకు ఎందుకు అర్హులు కాదో చెప్పాలి? కనీసం తెలంగాణ సినిమా అనే పాయింట్ ఒకటుందని పట్టించుకున్నట్టుగా అనిపించడం లేదు. తెలంగాణలోని నక్సలిజాన్ని, తెలంగాణ శాంతియుత పోరాటాన్ని చాటిచెప్పేలా 24 క్రాఫ్ట్స్ తెలంగాణ టెక్నీషియన్స్, ఆర్టిస్టులతో రూపొందిన 'బందూక్' చిత్రాన్ని కనీసం పట్టించుకోలేదు. 'విరాట పర్వం', 'జైబోలో తెలంగాణ' వంటి ఎన్నో సినిమాలు కనీసం స్పెషల్ జ్యూరీ అవార్డులకు కూడా పనికిరాకుండాపోయాయా?

ఈ అవార్డుల సరళిలో ఒక సినిమా వ్యక్తిగా నాకనిపించింది ఏమంటే.. రాబోయే రోజుల్లో గద్దర్ అవార్డులను పొందాలంటే సమాజ ప్రగతి ప్రయోజనం కన్నా హింసను ప్రేరేపించేలా, నేరం చేసేలా, అశ్లీలతకు, అసభ్యతకు, శృంగారానికి పెద్దపీట వేసేలా సినిమా ఉండాలనే ఒక హింట్ ఇచ్చినట్టనిపిస్తున్నది. తన జీవితాంతం నమ్మిన సిద్ధాంతం కోసం కట్టుబడిన ఒక మహా యోధుడు గద్దరన్న. ఇవాళ తన పేరిట అవార్డులు అందుకున్న సినిమాలను చూసి ఆయన ఆత్మ కచ్చితంగా ఘోషిస్తుందని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు.

(వ్యాసకర్త: సినీ దర్శకులు, తెలంగాణ)



మోదీ స్టేడియంలో వాన పడలేదా?

ఐపీఎల్ ప్లేఆఫ్స్ మ్యాచ్‌లను కోల్‌కతా నుంచి అహ్మదాబాద్‌కు తరలించడం వెనుక రాజకీయ కుట్రకోణం దాగి ఉన్నదని నేను గతంలోనే చెప్పా. క్వాలిఫయర్, ఫైనల్ మ్యాచ్‌లను వాతావరణ కారణాల వల్ల తరలిస్తున్నట్టు ఐపీఎల్ పాలక మండలి ప్రకటించింది. కానీ, అది నిజం కాదని ఇప్పుడు రుజువైంది. కోల్‌కతాలో వాన పడుతుందని అంచనా వేసిన వాతావరణ రిపోర్టు.. గుజరాత్‌లోని నరేంద్ర మోదీ స్టేడియంలో వర్షం పడుతుందని మాత్రం అంచనా వేయలేకపోయింది.

- అరూప్ బిశ్వాస్, పశ్చిమబెంగాల్ మంత్రి

మద్దతుదారుల మెప్పు కోసమే మోదీ వాగాడంబరం

భరత్ భూషణ్



ఆపరేషన్ సిందూర్ తర్వాత ప్రధాని మోదీ ఉపయోగిస్తున్న భాష చాలా మందిని దిగ్భ్రాంతికి గురిచేస్తున్నది. ఆపరేషన్ సిందూర్‌లో పాకిస్థాన్‌పై విజయం సాధించినట్టు భారత్ ప్రకటించింది. ఆ తర్వాత మోదీ ఆ కీర్తికాంతుల్లో దర్జాగా ఓలలాడాలి. కానీ, అలా జరగడం లేదు. అందుకు విరుద్ధంగా రోజు విడిచి రోజు పాకిస్థాన్‌పై భారత్ కఠిన వైఖరి గురించి గుండెలు బాదుకుంటూ ఆవేశపూరిత ప్రసంగాలు ఎందుకు చేస్తున్నట్టు? మోదీ ఉపయోగిస్తున్న వైవిధ్యభరితమైన భాష అనాలోచితమైందిగా భావించడానికి వీల్లేదు. 32 దేశాలకు ఏడు అఖిలపక్ష ప్రతినిధివర్గాలతో దౌత్య రాయబారాలు పంపించిన తర్వాత అందుకు భిన్నంగా ఈ ఆవేశకావేశాలు ఏమిటా? అని విస్మయం కలుగుతున్నది. మోదీ దూకుడును ప్రపంచ నేతలు సానుకూలంగా తీసుకోరు. అదేవిధంగా జైషే మహమ్మద్, లష్కరే తోయిబా వంటి ఉగ్రవాద సంస్థలకు ఆశ్రయం ఇవ్వడం ద్వారా భారత్‌పై పాక్ యుద్ధం జరుపుతున్నదనే సందేశానికి తోడ్పాటునూ అందించరు.

మోదీ వాగాడంబరం స్థానిక ఒత్తిళ్లతో స్వదేశీ ప్రజల కోసం ఉద్దేశించినట్టుగా కనిపిస్తున్నది. ఇంతకూ ఏమిటవి? టీవీలకు, పత్రికలకు పతాక శీర్షికలు సమకూర్చాలనే దుగ్ధ కారణమా? ఆయన ఉపయోగిస్తున్న సినీ ఫక్కీ డైలాగుల కొత్త దనం పదేపదే ఉపయోగించే రొడ్డకొట్టుడు ప్రసంగాలు చేసే రాజకీయ నాయకుల కంటే మోదీని భిన్నంగా నిలబెడుతున్నది. ప్రతి ప్రసంగంలో ఆయన కథనాన్ని మార్చి మీడియాకు రోజుకో పతాక శీర్షికను సమకూరుస్తున్నారు. కీలకమైన బీహార్ ఎన్నికల్లో బీజేపీని ఏకైక అతిపెద్ద పార్టీగా గెలిపించాలన్న ఉద్దేశంతో మోదీ అలా మాట్లాడుతున్నారనేది మరో వివరణ. కీలకం ఎందుకంటే, జనతాదళ్ (యునైటెడ్) నేత నితీశ్‌కుమార్‌కు రాష్ట్రానికి మరో విడత సారథ్యం వహించే శారీరక, మానసిక క్షమత ఎంతమాత్రం లేనట్టుగా కనిపిస్తుండటం. ఏదేమైనప్పటికీ, బీహార్ ఎన్నికలు మాత్రం కుల సమీకరణాల ఆధారంగా జరుగుతాయి. కాబట్టి, మోదీ చేస్తున్న గుండెల